నవరత్నాలతో జీవన ప్రమాణాలు మెరుగు

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



లక్ష్మీపురంలో పింఛన్ల నగదు అందిస్తున్న భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు



పాండ్రంగిలో లబ్ధిదారుకు పింఛను నగదు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు



ఆనందపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన 257 మందికి మండలంలోని పాండ్రంగిలో బుధవారం ఆయన నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరిగిన పింఛన్ కానుకతో వృద్ధుల ఆయుస్సు, కుటుంబంలో గౌరవం పెరుగుతుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పచ్చ చొక్కాల వారికే పింఛన్లు ఇచ్చేదన్నారు. తమ ప్రభుత్వంలో వివక్ష చూపకుండా అర్హులందరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. పింఛన్ల కోసం టీడీపీ ప్రభుత్వం రూ.400 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ ఏడాది రూ.19,540 కోట్లు ఖర్చు పెడుతోందన్నారు. సామాన్యులు, పేదలకు కార్పొరేట్ విద్య అందించాలన్న తపనతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. పద్మనాభం మండలంలో 7,649 మందికి పింఛన్లు ఇచ్చేవారిమని, ప్రస్తుతం కొత్తగా 257 మందికి మంజూరయ్యాయన్నారు.

పరిపాలన రాజధానితో భూముల విలువ పెంపు

ఈ ఏడాది మే లేదా జూన్ నెలకల్లా విశాఖపట్నానికి పరిపాలన రాజధాని రావడం ఖాయమన్నారు. పరిపాలన రాజధాని రావడం వల్ల భూముల విలువ పెరుగుతుందన్నారు. పద్మనాభం మండలంలో భూములు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎవరూ భూములు అమ్ముకోవద్దని సూచించారు. పాండ్రంగిలో 20 ఏళ్ల టీడీపీ పాలకుల హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ భీమునిపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచ్ పల్లి ఝాన్సీ, ఎంపీటీసీ సభ్యురాలు పిన్నింటి నారాయణమ్మ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.రాధ, అముజూరి అప్పారావు, పల్లి మహేష్, సుంకర బంగారప్పడు, సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, మామిడి శివ రామకృష్ణ, నెలివాడ స్వామినాయుడు, గొర్రిపాటి పెద ఎర్రినాయుడు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో మన రాష్ట్రమే ఫస్ట్

ఆనందపురం : పింఛన్ల పంపిణీలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ పింఛను కానుక వారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, క్యాన్సర్, కిడ్నీ రోగులు, గీత కార్మికులకు పింఛన్లు అందించడానికి గత మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.62 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో లంచం ఇస్తేనే పింఛను మంజూరయ్యేదని ఆరోపించారు. ప్రస్తుతం ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పింఛన్లు తొలగిస్తున్నారని టీడీపీ, ఇతర పార్టీల నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ 39 లక్షల పింఛన్లను 64 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. మండలంలోని 134 మంది పింఛన్లు విచారణకు రాగా కుటుంబంలో ఉద్యోగులు ఉన్న కేవలం 16 మందినే అనర్హులుగా గుర్తించామని... ప్రజలు ఇది గమనించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పొంద్రంకి శ్రీను, బొట్టా రామకృష్ణ, కోరాడ అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో కొత్తగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీ, మండల పరిషత్ కార్యాలయ అధికారుల చుట్టూ పింఛన్ల కోసం తిరిగేవారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఇంటి వద్దే అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చుబుగత రామారావు, మాజీ సర్పంచ్ కరుభుక్త జోగినాయుడు, గాడు తాతినాయుడు, కరుభుక్త అప్పలనారాయణ, బమ్మిడి అప్పన్న, కరుభుక్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మాయ మాటలు నమ్మొద్దు



మద్ది గ్రామంలో పింఛన్ల నగదు అందిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులు

పద్మనాభం: టీడీపీ మాయ మాటలు ఎవరూ నమ్మొద్దని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని మద్ది గ్రామంలో కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి బుధవారం ఆయన నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇస్తే నెరవేర్చి తీరుతారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మొకర అప్పలనాయుడు, బుగత సత్యనారాయణ, తాలాడ పద్మనాభం, సుంకర పైడినాయుడు, తాలాడ నరసింహనాయుడు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూముల హక్కుల పరిరక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న జీవీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ రమేష్

మధురవాడ: ప్రభుత్వ భూముల పరిరక్షణతోపాటు ప్రైవేటు వ్యక్తుల భూ హక్కుల పరిరక్షణకు సమగ్ర రీ సర్వే ఎంతో దోహదపడుతుందని నోడల్ అధికారి అనీల్, జీవీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ (రెవెన్యూ) పి.రమేష్ అన్నారు. సమగ్ర భూ సర్వే, ప్రభుత్వం నిర్దేశించిన 6ఏ, 6ఏఏ సంబంధించిన వివరాలపై సచివాలయ, ఇతర సిబ్బందికి బుధవారం సాయంత్రం పీఎంపాలెంలోని అవంతి ఫంక్షన్ హాలులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే ఏ విధంగా చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విజువలైజేషన్ ద్వారా వివరించారు. సర్వే అనంతరం అన్ని వివరాలు రికార్డుల్లో పొందుపరచాలని సచివాలయ అడ్మిన్‌లకు సూచించారు. భవిష్యత్‌లో ఈ సర్వే కీలకమని, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. జీవీఎంసీ ఆర్‌ఐలు బి.రమేష్, ఎమ్.రాజు, బి.ప్రదీప్ పాల్గొన్నారు.

చీటీల పేరుతో మోసంపై ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ: చీటీల పేరుతో స్థానికుల నుంచి భారీగా నిధులు సమీకరించి కుచ్చు టోపీ పెట్టిన ఘటన ఎంవీపీ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అప్పుఘర్‌తో పాటు ఎంవీపీ కాలనీ, వాసవానిపాలెం ప్రాంతాలకు చెందిన వారి నుంచి వి.సూర్యకుమారి అనే మహిళ దసరా, పప్పులు, లాటరీ చీటీల పేరుతో రూ.40 లక్షలకు పైగా వసూలు చేసింది. కొంత కాలంగా చీటీల డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో స్థానికులు నిలదీశారు. పలువురు బాధితులు బుధవారం ఎంవీపీ కాలనీ పోలీసు స్టేషన్ ఎదుట తమకు న్యాయం చేయాలంటూ నిరసనకు దిగారు. బాధితుల ఫిర్యాదు మేరకు సూర్యకుమారిపై కేసు నమోదు చేశామని సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

క్లుప్తంగా

జెడ్సీ రాము బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న భీమిలి జెడ్సీ రాము

భీమునిపట్నం: భీమిలికి కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మధురవాడ జోన్ నుంచి ఇక్కడకు బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన ఎస్.వెంకటరమణ అనకాపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ జోన్ పరిధిలో అన్ని పనులు సక్రమంగా జరిగే విధంగా చూస్తానని తెలిపారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఉండే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. తన దృష్టికి ఎవరు సమస్యలు తీసుకొచ్చినా పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఉస్మానియా ఈ మసీద్ కార్యవర్గం

పీఎం పాలెం: పీఎం పాలెం ఆర్‌హెచ్‌కాలనీ సమీపంలో గల ఉస్మానియా ఈ మసీద్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరోనా కారణంగా మూడేళ్లపాటు నిలిచిపోయిన కార్యవర్గం నియామకాన్ని ఏపీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షబ్నం అఫ్రోజ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రకటించారు. అధ్యక్షునిగా ఎంకేఎం చిస్టి, కార్యదర్శిగా షేక్ అక్తర్, కోశాధికారిగా షేక్ షరీఫ్, సహాయ కార్యదర్శిగా యూసఫ్ మాలిక్, ఉపాధ్యక్షునిగా షేక్ అల్లావుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మసీద్ నూతన అధ్యక్షుడు చిస్టీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. ఏఆర్ షరీఫ్, ఈఎస్ఎస్ చంద్రరావు, లాయర్ సలీమ్, ఖరీమ్ ఖాన్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం వేగవంతం

మధురవాడ: జగనన్న హౌసింగ్ కాలనీ పేరుతో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలని జీవీఎంసీ యూసీడీ పీడీ పాపునాయుడు సిబ్బందిని ఆదేశించారు. మధురవాడ జోనల్ కార్యాలయంలో ఆర్‌పీ, సీవోలు, ఇతర యూసీడీ సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు తమ వాటా రూ.35 వేలు చెల్లించలేకపోతే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి కట్టేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకుండా చూడాలని కోరారు. అవసరమైనచోట లబ్ధిదారులకు అన్ని అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. యూసీడీ ఏపీడీ గంగాధర్ పాల్గొన్నారు.

నారాయణ స్కూల్ నుంచి విద్యార్థి అదృశ్యం



అజ్జరపు వెంకట హేమశేఖర్

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలస నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి అజ్జరపు వెంకట హేమశేఖర్(14) మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో స్కూల్ నుంచి అదృశ్యమయ్యాడు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి నారాయణ విద్యా సంస్థల హాస్టల్‌లో ఉంటున్నాడు. స్కూల్ నుంచి బయటకు వెళ్లిన విద్యార్థి తిరిగి రాకపోవడంతో తండ్రి వెంకట సాయిరమణ ఆందోళన వ్యక్తం చేస్తూ భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బంధువులు, చుట్టుపక్కల స్నేహితుల ఇళ్లలోనూ వెతికారు. దీనిపై స్కూల్ యాజమాన్యం నోరు మెదపడం లేదని కుటుంబ సభ్యులు వాపోయారు. భీమిలి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

మూల్యాంకన కేంద్రం పరిశీలన

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి బుధవారం ఉదయం పరిశీలించారు. మూల్యాంకన ప్రక్రియను వేగవంతం చేసేలా కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డీన్‌లు ఆచార్య డి.వి.ఆర్.మూర్తి, వజీర్ మహ్మద్, యూనివర్సిటీ ఇంజనీర్స్ ఆర్.శంకరరావు, ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ లిపితో విజ్ఞాన వెలుగులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజనా కుమారి



అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు



పద్మనాభం భవిత కేంద్రంలో వీల్‌చైర్ అందజేస్తున్న హెచ్ఎం ప్రశాంతి తదితరులు

ఆనందపురం : దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపి వారి ఉన్నతికి అందరూ కృషి చేయాలని ఆనందపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కె.అంజనీ కుమారి సూచించారు. పాఠశాలలో బుధవారం బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులు కూడా అక్షరాస్యులు కావాలనే ఉద్దేశంతో ప్రత్యేక లిపిని బ్రెయిలీ తయారుచేసి వారి జీవితాల్లో విజ్ఞాన వెలుగులు నింపారని కొనియాడారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఐఈఆర్‌టీలు కె.శ్రీనివాసరావు, నాగమణి పాల్గొన్నారు.

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ అంధులకు బ్రెయిలీ లిపి ఎంతో ఉపయోగకరమన్నారు. మూడేళ్ల వయసులో ప్రమాదవశాత్తూ చూపు కోల్పోయిన ఆయన పట్టుదలతో చెక్కపై మేకులను అక్షరాలుగా బిగించి తాకడం ద్వారా ప్రత్యేక లిపిని సృష్టించారన్నారు. ముందుగా విద్యార్థులు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పీఎం పాలెం: అంధత్వంతో బతుకు చీకటి కారాదని ప్రపంచంలోని అంధుల కోసం ప్రత్యేకంగా లిపి రూపొందించి విజ్ఞాన వెలుగులు ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని పలువురు కొనియాడారు. క్రికెట్ స్టేడియం సమీపంలోని అంధుల పాఠశాలలో బ్రెయిలీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మాలతాంబ విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ప్రసాద్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ లిపి సాయంతో అంధులైనా ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహనీయుల చరిత్రను వివరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

పద్మనాభం: పద్మనాభం భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.ప్రశాంతి మాట్లాడుతూ అంధుల కోసం బ్రెయిలీ ప్రత్యేక లిపిని కనిపెట్టి వారి విద్యకు బాటలు పరిచారన్నారు. అనంతరం విద్యార్థిని గుమ్మిడి అశ్వినికి వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు హెచ్.రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వారీజా ఆశ్రమంలో... : కొమ్మాది: భీమిలి బీచ్ రోడ్డులోని వారీజా ఆశ్రమం నేత్ర విద్యాలయంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి ఏడీ సుబ్బారెడ్డి, స్కూల్ అధ్యక్షుడు పీఎస్ఎన్ రాజు, ప్రిన్సిపాల్ ఉదయ్‌కిరణ్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బ్రెయిలీ లిపి గొప్పతనం, ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.

భీమునిపట్నం: భీమిలిలోని భవిత కేంద్రం వద్ద బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ మాట్లాడుతూ వైకల్యాన్ని జయించడమే కాకుండా తనలాంటి వారికి మేలు చేసే లిపిని కనిపెట్టిన మహనీయుడు బ్రెయిలీ అని కొనియాడారు. ఆ మహనీయుని వల్ల అంధులు చదువుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. వైకల్యం ఉన్నవారు ఎవరూ కుంగిపోకూడదని, ధైర్యంగా అనుకున్నది సాధించాలని సూచించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఇన్‌చార్జి కేజియా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు అండగా నిలుస్తాం



నియామక పత్రాలు అందజేస్తున్న గూడూరు వేంకటేశ్వరరావు

కొమ్మాది: బీసీలకు ఏ కష్టం వచ్చినా తమ అసోసియేషన్ అండగా నిలుస్తుందని ఆల్ ఇండియా బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో పలువురికి అసోసియేషన్ పదవుల నియామక పత్రాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ఆరు జిల్లాల్లో అసోసియేషన్ అధ్యక్షులను నియమించుకోవాలని, ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. బీసీల సమస్యలు తెలుసుకునేందుకు ఉత్తరాంధ్ర అధ్యక్షునిగా ఎరుపిల్లి అప్పలరాజును నియమించినట్లు తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి నూకరాజు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, స్థానిక నాయకులు అల్లాడ ఉమామహేశ్వరరావు, ఎరుపిల్లి లక్ష్మణ్, నొడగల రాంబాబు, గరికిన నర్సింగ్, మాదు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాలమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



దుర్గాలమ్మ ఆలయ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు

మధురవాడ: చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయం – 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విశాఖలోని తన నివాసం వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పీకేఎమ్ పాత్రుడు, దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, కార్యవర్గ సభ్యులు పీవీజీ అప్పారావు, దుక్కవరం, పిళ్లా వెంకటరమణ, పిళ్లా పోతురాజు, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశీర్వదించండి
- 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ఆనందపురం : అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాన్ని కాపాడుకోవాలని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివారావు పిలుపునిచ్చారు. మండలంలోని మామిడిలోవ పంచాయతీ, ఎన్‌జీఆర్‌పురం, శివారు ప్రాంతాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పెద్ద దిక్కుగా ఉండి అన్ని విధాలా సాయం అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకులు విమర్శలు చేయడం వారి చేతగానితనానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం కరువుతో అల్లాడిపోయిందని, జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేపట్టినప్పటి నుంచి సస్యశ్యామలమయిందన్నారు. కుటుంబ డాక్టర్ విధానం వల్ల పేదలకు ఇంటి వద్దనే వైద్యం అందుతోందన్నారు. రాష్ట్రం ఆదాయం తక్కువగా ఉన్నా, ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న గొప్ప నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.

బావితరాలకు మంచి భవిష్యత్ కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, కాలనీ ఇల్లు కావాలని పలువురు కోరగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, కాకర్లపూడి వరహాలరాజు, కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, ఎంపీటీసీ సభ్యులు పావాడ గౌతమి, మజ్జి వెంకటరావు, బలిరెడ్డి మహేష్, దోల దేవుడు, పొంద్రంకి అప్పారావు, గొలగాని కృష్ణ, పినిశెట్టి సింహాచలం నాయుడు, బాగం సుధాకర్, గీతల దేవుడు తదతరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే నగర అభివృద్ధి



జెడ్సీ కనక మహాలక్ష్మిని అభినందిస్తున్న ఏసీ రమేష్, డీఈ శ్రీహరి

మధురవాడ: అందరి సహకారంతో నగరం అభివృద్ధికి కృషి చేస్తామని జీవీఎంసీ మధురవాడ జోన్ – 2 కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొట్యాడ కనక మహాలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం ఆమె బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో అన్ని విభాగాల అధికారులు కలిసి పనిచేస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ముఖ్యంగా రోజూ ఉదయం 6 గంటలు నుంచి 9 వరకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్యం మెరుగు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ప్లాన్ ఇచ్చి పనులు ప్రారంభించిన మొదటి దశలోనే ఉల్లంఘనలు ఏమైనా ఉంటే చర్యలు చేపట్టాలని, నిర్మాణాలు కూలగొట్టే స్థాయి వరకు తీసుకెళ్లకూడదన్నారు. అన్ని విషయాల్లో మంచి ఫలితాల సాధనకు సమిష్టి కృషి అవసరమన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను అసిస్టెంట్ కమిషనర్ (రెవెన్యూ) రమేష్, డీఈ శ్రీహరి, సూపరింటెండెంట్ అప్పలరాజు, ఆర్‌ఐలు రమేష్, ముగడ రాజు, ప్రదీప్ రెడ్డి, యూసీడీ ఏపీడీ గంగాధర్ అభినందించారు.